క్లుప్తంగా

వేరుశనగ విత్తనాలు అందజేత

మద్దూరు: మద్దూరులోని పీఏసీఎస్ కార్యాలయంలో యాసంగి సీజన్‌లో విత్తుకోవడానికి రైతులకు వేరుశనగ విత్తనాలను పీఏసీఎస్ చైర్మన్ బుధవారం పంపిణీ చేశారు. కే6 రకం వేరుశనగ విత్తనాలు 25 కేజీల బస్తా ఒక్కటి రూ. 2,320కు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పీఏసీఎస్ కార్యాలయంలో 100 బస్తాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం మండల కమిటీ ఎన్నిక

కోస్గి: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారిగా సంఘం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, పరిశీలకులుగా సంతోష్ కుమార్ వ్యవహరించగా ముఖ్య అతిథిగా సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ హాజరయ్యారు. స్థానిక ఎస్ఎల్ఎన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2025–28 మూడేళ్ల కాలపరిమితికి సంఘం మండల అధ్యక్షుడిగా రఘునాథ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా మల్లికార్జున్, ఉపాధ్యక్షుడిగా నర్సింహులు గౌడ్, భగీరథ, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్, కోశాధికారిగా నరేందర్, సంయుక్త కార్యదర్శిగా గురునాథ్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ



కొత్తపల్లి: మండల పరిధిలోని భూనీడులో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులకు బుధవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మండల స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అల్లీపూర్ మాజీ సర్పంచ్ రమేశ్ రెడ్డి, విద్యాధికారి ఆంజనేయులుతో కలిసి 200 టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, చెన్నప్ప, తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ కృష్ణారావ్ పాల్గొన్నారు.

బీజేపీ ఉపాధ్యక్షుడిగా కర్ణిస్వామి

మక్తల్: నారాయణపేట జిల్లా బీజేపీ నూతన కార్యవర్గాన్ని బుధవారం జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మక్తల్ మండలం సంగంబండకు చెందిన మాజీ ఎంపీటీసీ గవినోళ్ల బాల్‌రాంరెడ్డిని ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా మక్తల్‌కు చెందిన కర్ణిస్వామిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతాలను ఒమ్ము చేయకుండా బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని నూతన సభ్యులు తెలిపారు.

నిధులు మంజూరు చేయండి



ధన్వాడ: ధన్వాడ సింగిల్ విండో అభివృద్ధికి పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామారెడ్డి, వైస్ చైర్మన్ గండి బాలరాజు కోరారు. ఈ మేరకు బుధవారం డీసీసీబీ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిధులు మంజూరు చేస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు కలుగుతుందన్నారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

కొత్తపల్లి: మండలకేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. కోయిల్‌కొండ మండలం సూరారం వాగు నుంచి అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్, మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి టిప్పర్‌ను పట్టుకొని మద్దూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిప్పర్ డ్రైవర్ గోనెల నరేశ్, యజమాని తిరుపతి రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

కోస్గి రూరల్: కొత్తపల్లి మండలం లింగాల్ చేడ్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను కోస్గి పోలీసులు పట్టుకున్నారు. టిప్పర్ డైవర్, యజమాని అయిన శ్రీకాంత్‌పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోస్గి ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

కేసు నమోదు

మరికల్: అక్రమంగా ఇసుకతో పాటు మొర్రం తరలిస్తున్న మూడు టిప్పర్లను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడ టిప్పర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా గత కొన్నాళ్ల నుంచి అక్రమంగా ఇసుకతో పాటు మొర్రం తరలిస్తున్న టిప్పర్ల యాజమానులపై కేసు నమోదు చేసినట్లు ట్రైనింగ్ ఎస్ఐ మహేశ్వరీ తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



మక్తల్‌లో జాతీయజెండాను ఎగురవేస్తున్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొండయ్య



మరికల్‌లో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ రాంకోటి, నాయకులు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే

- నారాయణపేటలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎందరో అమరుల త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.
- మక్తల్ పట్టణంలో అంబేడ్కర చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.
- కోస్గిలో మహబూబ్‌నగర్–తాండూర్ ప్రధాన రహదారిపై స్థానిక శివాజీ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీగా వెళ్లి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఎంపీడీఓ శ్రీధర్, తహసీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు జాతీయజెండాను ఆవిష్కరించారు.
- కొత్తపల్లిలో అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో జయరాములు, ఎంపీడీఓ కార్యాలయంలో కృష్ణారావ్, వ్యవసాయ కార్యాలయంలో రమేశ్ జాతీయ జెండాలను ఎగురవేశారు.
- మద్దూరులో కమిషనర్ శ్రీకాంత్, ఎంపీడీఓ రహ్మతుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా జాతీయ జెండాలను ఎగురవేశారు.
- ధన్వాడలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు.
- కృష్ణాలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీఓ విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు.
- ఊట్కూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల దగ్గర జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.
- మరికల్‌లో తహసీల్దార్ రాంకోటి జాతీయ జెండాను ఎగురవేసి అమరులకు నివాళి అర్పించారు.
- మాగనూర్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయపతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.



ధన్వాడలో..



నారాయణపేటలో జెండాను ఎగురవేసిన బీజేపీ నాయకులు



కున్సీ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట జెండాను ఎగురవేస్తున్న నాయకులు



కొత్తపల్లిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ జయరాములు



కోస్గిలో విమోచన దినోత్సవం జరుపుకొంటున్న బీజేపీ నాయకులు

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

నారాయణపేట రూరల్: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తాయని ఎంఈఓ బాలాజీ అన్నారు. మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను బుధవారం జాజాపూర్ జడ్పీ పాఠశాలలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం మెరుగుపడి ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో పోటీలను నిర్వహించి జిల్లా పోటీలకు జట్టులను ఎంపిక చేపట్టారు. కార్యక్రమంలో డీఎస్ఓ భానుప్రకాష్, ప్రధానోపాధ్యాయులు భారతి, నరసింహ, రమణ పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈఓ

మద్దూరులో విశ్వకర్మ జయంతి వేడుకలు

మద్దూరు: పట్టణ బులియన్ మార్కెట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బులియన్ మార్కెట్ సభ్యులు మోనేషాచారీ, సత్యనారాయణచారీ, గోవిందు, విశ్వనాథ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని కాళికాదేవి గుడి వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి దేవలయం ఎదుట విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించారు.



విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న బులియన్ మార్కెట్ సభ్యులు

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

దామరగిద్ద: ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, ఆర్‌బీఐ అధికారి గౌహతి అన్నారు. బుధవారం మండలంలోని ఉడ్మల్‌గిద్ద గ్రామంలో రైతులు ఇతర ఖాతాదారులతో బ్యాంకు అందించే సేవలతో పాటు బీమా పథకాలు, పొదుపు, రుణాలు, ఎన్‌పీఎస్ వాత్సల్య, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం తదతర సదుపాయాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులున్న ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఆర్థిన నేరాలు, మోసాల పై ప్రజలకు వివరించారు. బ్యాంకు వినియోగదారులలో అవసరమైన వారికి ఈకేవైసీ, కేవైసీ చేయించారు. కార్యక్రమంలో దామరగిద్ద ఎస్‌బీఐ మేనేజర్ నోవా సిబ్బంది అనిల్, స్థానికులు బాల్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్

బీజేపీని గెలిపిస్తే అధికారికంగా విమోచన దినం

నారాయణపేట రూరల్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని మాట ఇచ్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయంతో మాట తప్పాయని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, రఘురామయ్య గౌడ్, పోషల్ వినోద్, లక్ష్మీ గౌడ్, నందు నామాజీ, రఘువీర్ యాదవ్, వెంకట్ రాములు, కృష్ణ, శ్యామ్ సుందర్ గౌడ్, వెంకటయ్య , రమేష్, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా ట్రాన్స్‌ఫార్మర్లు

కొత్తపల్లి: మండలకేంద్రంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. అభివృద్ధిలో భాగంగా నియోజక వర్గంలో రోడ్లు విస్తరణ పనులు చేపట్టారు. అయితే కోటకొండ నుంచి గుండుమాల్ వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావొస్తున్నా రోడ్లకు అనుకొని ఉన్న హైటెన్షన్ వైర్లను అలాగే 10కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించలేదు. దీంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే రోడ్డుకు సమీపంలో ఉన్న నియంత్రికలతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల సమీపంలో ఉండే నియంత్రికలను పై నుంచి వెళ్లే హైటెన్షన్ వైర్లను తొలగించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.



గుండుమాల్ సమీపంలో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ప్రతిపక్షాల ఆరోపణలు నిరాధారం

కృష్ణా: మండలంలో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షపార్టీల నాయకులు ఆరోపణలు చేయడాన్ని మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఖండించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతుంటే ప్రతిపక్షనాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో మండలంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌పాటీల్ తదితరులు పాల్గొన్నారు.

'స్వస్థ్ నారీ.. సశక్తి పరివార్' ప్రారంభం



ధన్వాడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం స్వస్థ్ నారీ.. సశక్తి పరివార్ క్యాంపెయిను తహసీల్దార్ సింధుజా, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ గాయత్రి, డాక్టర్ అనుషలు ప్రారంభించారు. అనంతరం మహిళలకు కళ్లు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన వ్యాధులను పరీక్షించి మందులు అందజేశారు. డాక్టర్ అనుష, డీఫిన్, విజయలక్ష్మి, ఎంపీహెచ్ఓ కతలప్ప, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

నర్వ: గ్రామ పంచాయతీ కార్మికులను బుధవారం బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో నిరంతరం పారిశుద్ధ్య సేవలనందిస్తున్న కార్మికులను బీజేపీ యువ నాయకులు భాస్కర్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. సేవా దృక్పతంతో పారిశుద్ధ్య సేవలందిస్తున్న కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ నాయకులు జిల్లా నాయకులు వావిళ్ళ నరేందర్‌రెడ్డి, మండల నాయకులు పల్లె అంజిరెడ్డి, అయ్యన్న, సాకలి బుచ్చన్న, డీజే రవి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

కోస్గి రూరల్: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. పరిసరాలను శుభ్రం ఉంచుకోవడం వల్ల విషజ్వరాలు ప్రబలకుండా ఉంటాయన్నారు.

మహిళా ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

నారాయణపేట: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అలాగే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన 'స్వస్థ్ నారీ.. సశక్తి పరివార్ ' కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్ణికారెడ్డి , అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ హాజరై 'మెగా హెల్త్ క్యాంప్'ను ప్రారంభించారు. అనంతరం రక్తపరీక్ష చేయించుకొని మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం శక్తివంతంగా ఉంటుంది అనే ప్రధాన లక్ష్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.12 రోజుల పాటు వివిధ కేంద్రాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారని మహిళలు, పిల్లలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జయచంద్ర మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

'స్వచ్ఛతా హీ సేవ'ను విజయవంతం చేయాలి

నారాయణపేట టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో చేపట ర్యాలీని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా పర్యావరణ పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో చేపట్టాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా చేయడం ద్వారా మనకు ఎలాంటి రోగాలు దరికి చేరవన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ సదా శివా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేకు మొర

నారాయణపేట: బ్యాంకులో జమ చేయాలని ఇచ్చిన డబ్బులు జమ కాలేదంటూ కోయిలకొండ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు బుధవారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్‌భవన్‌లో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ముందు మొర పెట్టుకున్నారు. గోల్డెన్ మహిళ సంఘం రూ.7 లక్షలు , శ్రీ విష్ణు మహిళ సంఘం రూ.6 లక్షలు, వెన్నల మహిల సంఘం రూ.10 లక్షలు, తాజ్‌మహల్ మహిళ సంఘం రూ.10 లక్షలు, సూర్యలక్ష్మి మహిళ సంఘం రూ.10 లక్షలు, ఆదర్శ మహిళ సంఘం రూ.10 లక్షల చొప్పున బ్యాంకులో రుణాలు పొందినట్లు వివరించారు. అయితే గార్లపాడు బుక్‌కీపర్ వరలక్ష్మికి తమ రుణాలను నెల నెల కట్టుకుంటువచ్చామన్నారు. అయితే ఇటీవల రుణాలు ఎంత వరకు చెల్లించామో తెలుసుకునేందుకు మహబూబ్‌నగర్ బ్రాంచికి వెళ్లి అడగగా ఇప్పటి వరకు డబ్బులు కట్టలేదని బ్యాంకు అధికారులు తెలిపినట్లు వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కోయిలకొండ ఎస్ఐకి ఫోన్ చేసి విచారణ జరపాలని ఆదేశించారు.

విశ్వకర్మతోనే సాంకేతిక పరిజ్ఞానం ప్రారంభం

నారాయణపేట: ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో బుధవారం విశ్వకర్మ జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎస్పీ యోగేష్ గౌతమ్, ఇతర అధికారుల సమక్షంలో విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడిగా భావించబడతారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఓ యోగానంద్, డీపీఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి నివాళులు అర్పించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



మక్తల్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



మరికల్‌లో మోదీ జన్మదిన వేడుకలు జరుపుకొంటున్న నాయకులు


సాక్షి నెట్‌వర్క్: దేశప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేట్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పలుచోట్ల ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

- మక్తల్‌లోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మక్తల్‌లో మార్కెట్ యార్డులో రాష్ట్ర నాయకుడు నాగురావ్ నామోజీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 120 మంది యువకులు రక్తదానం చేశారు.
- కోస్గిలో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.
- నర్వలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని 75వ జన్మదినం వేడుకలు జరుపుకొన్నారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.
- కృష్ణాలోని ధర్మశాలలో బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ పేరుపై ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు.
- మరికల్‌లోని అప్పంపల్లిలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పడ్లు, బ్రెడ్లను అందజేశారు.
- మాగనూర్‌లోని తళంకేరి గ్రామంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా మోదీ అభిమాన సంఘం సభ్యులు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్‌లను అందజేశారు.

మున్సిపల్ కమిషనర్ పర్యటన

నారాయణపేట టౌన్: పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య బుధవారం పర్యటించారు. ప్రధాన రహదారులను సందర్శించి మున్సిపల్ కార్మికులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా రహదారులను శుభ్రం చేయాలని, మురికి కాల్వల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు.

తెలంగాణ సాయుధ వారోత్సవ సభ



నారాయణపేట టౌన్: సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఎం జిల్లా నాయకుడు జోషి అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బండమీది బలరాం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం 1947న స్వాతంత్ర్యం వచ్చిన 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య ఫలితంగా హైదరాబాద్ సంస్థానం అధికారికంగా దేశంలో విలీనం చేయడంతో తెలంగాణకు అసలైనా స్వాతంత్ర్యం వచ్చిన రోజన్నారు. నరహరి, శంకర్, బాబు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామి జయంతి వేడుకలు



మద్దూరు: స్వాభిమాన పోరాట యోధుడు పెరియార్ రామస్వామి 146వ జయంతి వేడుకలను పట్టణంలో ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, సామెల్, ప్రవీణ్, పొన్నయ్య, మణికంఠ, భీంరాజ్, చిన్నయ్య పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీల్లో సత్తా

ఆత్మకూర్: మండలస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తాచాటారని వ్యాయామ ఉపాధ్యాయురాలు సంతోషి మురళి తెలిపారు. అండర్- 17 విభాగంలో కబడ్డీలో మొదటి బహుమతి, అండర్–14 విభాగంలో వాలీబాల్‌లో మొదటి బహుమతి అలాగే అండర్ -17 విభాగంలో వాలీబాల్ పోటీల్లో మొదటి మహుమతి, అండర్–14 విభాగంలో కబడ్డీ పోటీల్లో ద్వితీయ బహుమతి, అండర్- 17 విభాగంలో కోకోలో ద్వితీయ బహుమతి సొంతం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొండాపురం బాలరాజు విద్యార్థినులను అభినందించి జిల్లా స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.